**పల్లవి :**

రాతి పతిమ సేసిన రామచంద్ర, నీ
చేతిలోనిదాన నింతే శ్రీరామచంద్ర

**చరణాలు :**

వట్టి రట్టు సేయకిక వద్దు రామచంద్ర
నెట్టన నేను దూరనోప నిను రామచంద్ర
వొట్టితి ప్రేమము నీపై ఓ రామచంద్ర, మమ్ము
వట్టి జాలిపెట్టకిక వద్దు రామచంద్ర

విన్నపాలు వేయునేల విను రామచంద్ర, నా
కన్నులకు నీవె గురి ఘన రామచంద్ర
ఎన్నిక నన్ను పాయకు మిక రామచంద్ర
నిన్ను నన్ను నెంచుకొమ్మీనీవు రామచంద్ర

ఆయములంటితివి నెయ్యపు రామచంద్ర, ఒక్క
పాయమే ఇద్దరికిని బలు రామచంద్ర
ఆయెడ వావిలిపాటి హరి రామచంద్ర
చేయార శ్రీవేంకటాద్రి చెందితి రామచంద్ర

*(26-36)*